# వృషభరాశిఫలితములు

కృత్తిక: 2,3,4 పాదములు
రోహిణి: 1,2,3,4 పా: మృగశిర: 1,2 పా



| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 14 | వ్యయం | - | 11 |
| రాజపూజ్యం | - | 6 | అవమానం | - | 1 |

వీరికి సెప్టెంబరు 12వరకు గురుడు 5ట తామ్రమూర్తి. తదుపరి 6ట సువర్ణ మూర్తి. శని వత్సరమంతయు 8ట లోహమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 4ట, కేతువు 10ట రజితమూర్తులు తదుపరి రాహువు 3ట, కేతువు 9ట రజితమూర్తులు.

వీరికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు కన్యారాశి యందు, తదుపరి వత్సరమంతయు తులారాశి సంచారము. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు ధనుస్సునందు, జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వృశ్చికము నందు తిరిగి అక్టోబరు 26 నుండి వత్సరాంతం వరకు ధనూరాశి యందు సంచరించును. రాహువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు సింహరాశిలోను, తదుపరి వత్సర మంతయు కర్కాటకరాశిలోను, కేతువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు కుంభరాశిలోను, తదుపరి ఆగష్టు 17 నుండి సంవత్సరమంతయు మకరరాశిలోను సంచరించును. ఈ రాశివారికి గురుని కన్యారాశి సంచార కాలములో సకల సంపదలను, తులారాశి సంచారము అనారోగ్యము, శత్రుభయము క్లేశములను కలిగించును. రాహువు అర్ధాష్టమ స్థాన సంచారము వ్యాధి భయమును, కర్కాటక సంచారము సౌఖ్యము కలిగించును. కేతువు దశమస్థాన సంచారము కలహములను, తదుపరి భాగ్యస్థాన సంచారము శుభములను కలిగించును. సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు గురుబలము కలదు. శని బలము లేదు. సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు రాహు బలము లేదు. ఆగష్టు 17 నుండి రాహు బలము కలదు. సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు కేతు బలము లేదు. ఆగష్టు 17 తదుపరి సంవత్సరాంతము వరకు కేతుబలము కలదు.

ఈ రాశివారికి సంవత్సర పూర్వార్ధము కొంత మేలు. విద్యార్థులు శ్రమ పడినను ఫలితము దక్కుట కష్టము, ఉపాధ్యాయులకు స్థానచలన సూచనలు, పై అధికారుల నుండి ఒత్తిడి. వ్యాపారస్థులకు అననుకూలము. వ్యవసాయదారులకు రెండు పంటలు సామాన్యము. న్యాయవాదులు, వైద్యులు, వృత్తి పనివారలు పౌల్ట్రీఫారమ్స్, ఫైనాన్స్, కలప, యంత్ర వృత్తులవారు జాగరూకతతో మెలగవలసిన కాలము. గురు దోష నివారణకు సెప్టెంబరు తరువాత శివాభిషేకములు, శివ స్తోత్ర పారాయణలు, శివదర్శనము చేయవలయును.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య - '6.' 3, 4, 5, 8 తేదీలు, సంఖ్యలు, బుధ, శుక్ర, శనివారములు కలసిన యోగప్రదము. శని దోష నివారణకు అక్టోబరు చివర నుండి మందపల్లిలో శివాభిషేకములు చేయించి శివ దర్శనములు చేయవలెను.

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.